నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 16 నవంబర్ 2023 | JANAGAON | పేజీలు : 8
THURSDAY, NOVEMBER 16, 2023 | | PAGES





# వెలుగు దివ్వెల తెలంగాణ

## తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరా

- వ్యాపార, వాణిజ్య రంగాల్లో సుస్థిరత
- మస్తుగా ఉపాధి.. పేదల కుటుంబాల్లో వెలుగులు
- ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు వర్ణనాతీతం
- చిరు వ్యాపారుల ఆర్థిక స్థితి విచ్ఛిన్నం.. ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పులపాలు.. కరెంటు లేక వ్యాపారం నడువక అష్టకష్టాలు
- అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త
- సొంత రాష్ట్రంలో విద్యుత్ కష్టాలు తీర్చిన సీఎం కేసీఆర్
- పక్కా ప్రణాళికతో నిత్యం విద్యుత్ సరఫరా

2లో

తొమ్మిదిన్నరేళ్లుగా నిరంతర విద్యుత్ సరఫరాతో తెలంగాణ వెలిగిపోతున్నది. వ్యాపార, వాణిజ్య రంగాలు కుదురుకున్నాయి. ఫలితంగా మస్తుగా ఉపాధి దొరుకుతున్నది. పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయి.. కానీ ఉమ్మడి రాష్ట్రంలో కరెంటు కష్టాలు అంతా ఇంతా కాదు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా కోతలే.. కోతలు.. విద్యుత్ లేక వ్యాపారాలు నడువక చిరు వ్యాపారులు అష్టకష్టాలు పడ్డారు. ఇన్వర్టర్లు, జనరేటర్ల కొనుగోళ్లతో అప్పులపాలయ్యారు. పాలకుల చేతకానితనంతో పరిశ్రమలకు పవర్ హాలీడేలు ప్రకటించేవారు. అప్పుడు కరెంటు ఉంటే వార్త.. ఇప్పుడు కరెంటు పోతే వార్త.. సొంత రాష్ట్రంలో ఇంతలా మార్పునకు సీఎం కేసీఆర్ ముందుచూపే కారణం. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం నుంచే పక్కా ప్రణాళికతో 24 గంటల పాటు మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో అన్ని రంగాల్లో అభివృద్ధి ఉరకలు వేస్తున్నది.

- వరంగల్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



మంత్రి ఎర్రబెల్లికి గొర్రెపిల్లను బహూకరించి గొంగడితో సత్కరిస్తున్న గొల్లకురుమ సంఘాల నాయకులు

# మోసకారి కాంగ్రెస్..

‘కాంగ్రెస్ పాలనలో వృత్తిదారులు అనేక ఇబ్బందులుపడ్డరు.. గొల్లకురుమల సంక్షేమాన్ని నాటి పాలకులు పట్టించుకోలేదు.. పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నరు...’ అని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం పాలకుర్తిలోని బషారత్ గార్డెన్‌లో నిర్వహించిన గొల్లకురుమల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు గొల్లకురుమలు ఒగ్గుడోలు విన్యాసాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆరు దశాబ్దాల కాంగ్రెస్ పాలన అవినీతి, కుంభకోణాలకు నిలయమన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, గొల్లకురుమలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సబ్సిడీపై జీవాలను పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

-పాలకుర్తి రూరల్, నవంబర్ 15

### బీఆర్ఎస్ పాలనలోనే సంక్షేమ పథకాలు

- గొల్ల కురుమలకు సబ్సిడీపై జీవాలు పంపిణీ
- వృత్తిదారుల ఆర్థికాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి
- వ్యవసాయరంగానికి నిరంతర ఉచిత విద్యుత్
- పాలకుర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు
- ఓటుతో విపక్షాలకు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- గొల్లకురుమల ఆత్మీయ సమ్మేళనంలో పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

- వివరాలు 8లో



పాలకుర్తిలో జరిగిన నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన గొల్లకురుమలు

# మూడు స్థానాలకు బరిలో 53 మంది..

- ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం
- జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు 19 మంది చొప్పున అభ్యర్థులు
- పాలకుర్తిలో 15 మంది పోటీ

2వ పేజీలో..

# ఆశీర్వదించండి.. సేవకుడిలా ఉంటా

## సీఎం కేసీఆర్ దీవెనలతో గ్రామాలను అభివృద్ధి చేస్తా



చేర్యాల మండలం రాంపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న పల్లా

- ఓటుతో కాంగ్రెస్, బీజేపీకి గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఓటర్లకు జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపు
- చేర్యాల మండలంలో ఎన్నికల ప్రచారం

6